## విలేకరులు కావలెను

**రన్ న్యూస్ తెలుగు దినపత్రిక**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న రన్ న్యూస్ తెలుగు దిన పత్రికకు పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 94932 79768**

ఎడిటర్ దాసరి మధుసూదన్



RNI No. TGTEL/25/A4367

# రన్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం

జాతీయ తెలుగు దిన పత్రిక






PUBLISHED FROM : WARANGAL సంపుటి : 1 సంచిక : 210 బుధవారం 5 ఆగస్టు 2026 ఎడిటర్ : దాసరి మధుసూధన్ పేజీలు :4 వెల : 4/-




## సరిహద్దులో చైనా శతఘ్నులను మోహరించిన పాకిస్థాన్..

- భారత్ గట్టి వార్నింగ్
- సరిహద్దులో 250 చైనా తయారీ శతఘ్నులను మోహరించిన పాకిస్థాన్
- జాతీయ ప్రయోజనాల కోసం ఏం చేయడానికైనా సిద్ధమని స్పష్టం చేసిన భారత్
- గతంలో 'ఆపరేషన్ సిందూర్'లో గట్టి బుద్ధి చెప్పామని గుర్తుచేసిన విదేశాంగ శాఖ



## సభ సజావుగా సాగేందుకు మోదీ, షా సభకు రావాలన్నదే తమ డిమాండ్

- ఆ సమస్యలపై సమాధానాలు దాటవేస్తూ మోదీ, షా పార్లమెంటును అవమానిస్తున్నారు
- వాస్తవాలు వెలుగులోకి రావాలంటే పార్లమెంటు ఉభయ సభల్లోనూ ఈ రెండు అంశాలపై చర్చ జరగాలని ఖర్గే డిమాండ్
- "ఇది కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి సంబంధించిన విషయం

# క్రీడాభివృద్ధికి కొత్త ప్రణాళికలు

- ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలు
- రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు విదేశీ పర్యటనలకు వెళ్లనున్న సీఎం
- మంగళవారం రాత్రి దిల్లీకి వెళ్లనున్న ముఖ్యమంత్రి
- యువతలో అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను పెంపొందించడం, క్రీడారంగాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన



హైదరాబాద్

రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలకు వెళ్లనున్నారు. ఈనెల 17 నుంచి సెప్టెంబరు 10 మధ్య నాలుగు దేశాల్లో పర్యటించేందుకు ఏర్పాట్లు చేశారు. యూకే, అమెరికా, జర్మనీ, చైనా దేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డి బృందం పర్యటించనుంది. పలువురు పారిశ్రామిక వేత్తలతో సమావేశాలు కానున్నారు. ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులతో పాటు రాష్ట్రంలో విదేశీ యూనివర్సిటీలు, క్రీడలు, శిక్షణ సంస్థల భాగస్వామ్యంపై చర్చించనున్నారు. ఈనెల 16న ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహించి 21ఏళ్లకే చట్టసభలకు పోటీ చేసే అవకాశం ఉండాలంటూ తీర్మానం చేసే అవకాశం ఉంది. ఇవాళ రాత్రి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీ వెళ్లనున్నారు. రేపు అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో పాటు పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అనుమతులు, నిధులపై - మిగతా3లో



## మిల్లర్లు మింగిన ధాన్యం విలువ రూ. 6,630.74 కోట్లు

- రూ.13,399.71 కోట్ల విలువైన ధాన్యం గల్లంతయితే..
- రూ.6,768.97 కోట్ల మేర రికవరీ
- 2022-23 నాటి బకాయిలే రూ. 3,572 కోట్లు ఇంకా రావాలి
- డిఫాల్ట్ మిల్లర్లపై విజిలెన్స్ దాడులు,క్రిమినల్ కేసులు, బ్లాక్‌లిస్టింగ్ తప్పదు
- పౌరసరఫరాల శాఖ సమీక్షలో మంత్రి ఉత్తమ్ స్పష్టీకరణ

హైదరాబాద్

తెలంగాణ ఏర్పాటైన 2014 నుంచి 2025 వరకు రాష్ట్రంలోని మిల్లర్లు ప్రభుత్వానికి కస్టమ్ మిల్లింగ్ ద్వారా అప్పగించాల్సిన రూ.13,399.71 కోట్ల విలువైన 59.95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాయం చేశారు. పౌరసరఫరాల శాఖ నయానో, భయానో హెచ్చరికలతో ఇందులో నుంచి 31.73 లక్షల మెట్రిక్ టన్నుల మేర ధాన్యాన్ని, లేదా దానికి సమానమైన మొత్తం విలువ రూ.6,768.97 కోట్లు రికవరీ చేసింది. అయినా ఇంకా మిల్లర్ల నుంచి రూ.6,630.74 కోట్ల విలువైన 28.22 లక్షల - మిగతా3లో


## ఆపరేషన్ త్రిశూల్

- 36 దేశాల నుంచి 274 మంది నేరస్థుల్ని భారత్‌కు తీసుకొచ్చిన కేంద్రం
- రూ. 17874 కోట్ల ఆస్తులు జప్తు!
- 2019 నుంచి 2026 వరకు డేటా విడుదల చేసిన హోం శాఖ
- రూ. 17,874 కోట్ల ఆస్తుల అటాచ్‌మెంట్
- హత్యలు, అత్యాచారాలు పోక్సో చట్టం కింద నేరాలకు పాల్పడిన వారు కూడా ఉన్నారు




## ఆలస్యం చేస్తే చాలా కష్టం..

- జనన మరణాల నమోదుకు కొత్త రూల్స్
- పార్లమెంట్‌లో బిల్లుకు ఆమోదం!
- ఆలస్యంగా చేసే రిజిస్ట్రేషన్లకు కఠినమైన నిబంధనలు
- రెండేళ్లు దాటితే జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు అవసరం
- దేశంలో 99 శాతానికి పైగా పెరిగిన జనన, మరణాల నమోదు
- గుర్తింపు మోసాలను అరికట్టడమే లక్ష్యమని తెలిపిన కేంద్రం






## ఆ వాహనాలకు నో పెట్రోల్

- సుప్రీంకోర్టు కీలక తీర్పు
- ఇన్సూరెన్స్ లేకుండా పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్లపై తిరగడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు
- అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కేంద్రానికి ఆదేశం

## ప్రభుత్వ కార్యాలయాలన్నింటికీ

# 'టీ-ఫైబర్' ఇంటర్నెట్

- నిర్దేశిత గడువులోగా (సెప్టెంబర్ 1) రాష్ట్రంలోని అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలకు ఇంటర్నెట్ కనెక్టివిటీని పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలి
- సెప్టెంబర్ 1వ తేదీ తర్వాత ఏ ప్రభుత్వ కార్యాలయంలోనైనా ప్రైవేట్ ఇంటర్నెట్ ఆపరేటర్లను ఉపయోగిస్తే, వారికి ఎలాంటి ప్రభుత్వ బిల్లులు చెల్లించబోం
- ప్రస్తుతం చలామణిలో ఉన్న టీ-స్వాన్ నెట్‌వర్క్‌ను రాబోయే నెల రోజుల్లోగా పూర్తిగా టీ-ఫైబర్ పరిధిలోకి బదిలీ చేసేలా తగిన చర్యలు
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



హైదరాబాద్

రాష్ట్రంలో డిజిటల్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే సెప్టెంబర్ 1వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు కేవలం 'టీ-ఫైబర్' ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో మంగళవారం నిర్వహించిన 'టీ-ఫైబర్' ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక - మిగతా3లో

# 111 జీవో ప్రాంతంలో సరికొత్త గ్రీన్‌సిటీ

- 40% కట్టడాలు.. 60% గ్రీనరీ, రోడ్లు, ఖాళీ స్థలాలు
- 1,32,600 ఎకరాల్లో రూపుదిద్దుకోనున్న హరిత నగరం
- మొత్తం 84 గ్రామాల్లో ఆంక్షల తొలగింపు
- తొలివిడత ఔటర్ లోపలి 6-8 గ్రామాల్లోనే అనుమతులు
- ముఖ్యంగా వర్షపు నీటిని అడ్డుకోని స్థలాలకే ప్రాధాన్యత
- ప్రాజెక్టుల్లో తక్కువ జన సాంద్రత, జీరో డిశ్చార్జ్ వ్యవస్థ
- ప్రభుత్వానికి నిపుణుల కమిటీ సిఫారసులు



హైదరాబాద్:

1996లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జలాశయాల క్యాచ్‌మెంట్ ఏరియా 10 కిలోమీటర్ల వ్యాసార్ధంలో కాలుష్యాన్ని అరికట్టేందుకు, భారీ నిర్మాణాలు, పరిశ్రమలు ఏర్పాటు కాకుండా నిషేధం విధిస్తూ జీవో 111ను తీసుకొచ్చింది. రంగారెడ్డి జిల్లా పరిధిలోని శంషాబాద్, రాజేంద్రనగర్, చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్ తదితర మండలాల్లోని 84 గ్రామాలు, సుమారు 1,32,600 ఎకరాలు ఈ జీవో పరిధిలోకి వస్తాయి. భాగ్యనగరంలో పచ్చదనానికి పెద్ద పీట వేస్తూ మరో మినీ నగరం రూపుదిద్దుకోనుంది. పర్యావరణహితమైన గ్రీన్ విజన్ లే--అవుట్లు, లో డెన్సిటీ గృహాలు, మురుగు నీటి శుద్ధి కేంద్రాలు, జీరో లిక్విడ్ డిశ్చార్జ్ (జెడ్ఎల్‌డీ) వ్యవస్థలతో సరికొత్త గ్రీన్ సిటీ రూపుదిద్దుకోనుంది. నగరవాసుల దాహార్తిని తీరుస్తున్న ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాల పరిరక్షణ కోసం తీసుకొచ్చిన 111 జీవో పరిధిలో ఈ హరిత నగరం నిర్మితం - మిగతా3లో

# విమాన ప్రయాణీకుల భద్రతపై కేంద్రం తీసుకుంటున్న చర్యల గురించి రాజ్యసభలో ప్రశ్నించిన

: బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ ఎంపీ రవిచంద్ర

**ఢిల్లీ ఆగస్టు 04 (రన్ న్యూస్)**ఐప్రయాణీకుల భద్రత, క్రమశిక్షణ కోసం డీజీసీఏ ప్రత్యేక మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపిన విమానయాన శాఖ సహాయ మంత్రి మొహోల్ విమానాలలో క్రమశిక్షణ, ప్రయాణీకుల భద్రత, ప్రయాణీకులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించేలా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ప్రశ్నించారు.ఇందుకు పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ స్పందిస్తూ..విమానాలు, ప్రయాణీకులు, ఆస్తుల భద్రతను నిర్ధారించడం, విమానాల్లో క్రమశిక్షణ తదితర అంశాలకు సంబంధించి ప్రత్యేక విభాగాలతో పాటు స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయని పేర్కొన్నారు.విమానాలలో క్రమశిక్షణ,ప్రయాణీకుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించేలా, అవాంఛనీయ లేదా అల్లరి ప్రవర్తనను నియంత్రించేందుకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) సివిల్ ఏవియేషన్ రిక్వైర్‌మెంట్స్, సెక్షన్-3, ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్, సిరీస్-ఎం, పార్ట్-6 కింద "హ్యాండ్లింగ్ ఆఫ్ అన్‌రూలీ,డిస్‌రప్టివ్ ప్యాసింజర్స్"పేరుతో ప్రత్యేక మార్గదర్శకాలు ఉన్నాయని ఎంపీ రవిచంద్రకు మంత్రి మొహోల్ తెలిపారు. ప్రత్యేక అవసరాలున్న ప్రయాణీకుల కోసం క్యాబిన్ సేఫ్టీ సర్క్యులర్-01/2016 ప్రకారం మార్గదర్శకాలు అమలులో ఉన్నాయని మంత్రి బదులిచ్చారు. అలాగే, ప్రయాణీకుల నుంచి వచ్చే ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించేందుకు గాను తమ శాఖ 24 గంటల "ప్యాసింజర్ అసిస్టెన్స్" కంట్రోల్ రూమ్‌ను అనుసంధానం చేసి విమానాల రాకపోకల సమయం,సామాన్ల భద్రత,వాటి చేరవేతలో తలెత్తిన సమస్యలు, రీఫండ్ అంశాలను డీజీసీఏ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా విమానయాన సంస్థలతో సమన్వయం చేస్తూ పర్యవేక్షిస్తున్నట్లు ఎంపీ రవిచంద్రకు ఇచ్చిన సమాధానంలో మంత్రి వెల్లడించారు. అదనంగా, ప్రయాణీకుల ఫిర్యాదుల సత్వర



పరిష్కారం కోసం ఎయిర్ సేవా పోర్టల్, మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని మంత్రి మొహోల్ ఎంపీ వద్దిరాజుకు ఇచ్చిన సమాధానంలో వివరించారు.

## జీడిగడ్డ తండా అంగన్వాడి ఖీ సరోజన ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 4.** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామ శివారు జీడిగడ్డ తండాలో అంగన్వాడీ టీచర్ సరోజన ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ సరోజన మాట్లాడుతూ ముర్రు పాలు మరియు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. శిశువు పుట్టిన గంటలోపే పిల్లలకు ముర్రు పాలు తప్పకుండా తాగించాలని ఆ పాలలో అనేకమైన పోషక పదార్థాలు ఉంటాయని తద్వారా రోగనిరోధక శక్తి కలిగి ఉంటారని తెలిపారు. పుట్టిన శిశువుకు ఆరు నెలల వరకు తల్లిపాలనే ఇవ్వాలని ఆ తర్వాత అనుబంధ ఆహారము ఇవ్వాలన్నారు. మహిళలు గర్భిణిగా ఉన్నప్పుడు ఆకుకూరలు పండ్లు ఫలాలు కలిగిన పోషకపదార్థాల ఆహారం బలంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ అంగన్వాడి ఆయా కమలమ్మ గ్రామ పెద్దలు లక్ష్మి, తార్కి తల్లులు నునావత్ శివాని, లైలా, రజిత తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయి వచ్చిన వృద్ధురాలి ఆచూకీ కోసం విజ్ఞప్తి.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 4.** వరంగల్ జిల్లా, నర్సంపేట నియోజకవర్గం నర్సంపేట మున్సిపాలిటీ 11వ వార్డు(మగ్ధంపురం)లో సుమారు 60 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వృద్ధురాలు గత రెండు రోజులుగా సంచరిస్తున్నారు.వృద్ధురాలు తన పేరు వనాల సమ్మక్క అని చెబుతున్నారు. అలాగే తాము వరంగల్ పెద్దమ్మగడ్డ సమీపంలోని పోతనగర్ ప్రాంతానికి చెందినవారమని, తనకు పెద్ది, అశోక్, సంతోష్ అనే ముగ్గురు కుమారులు ఉన్నారని, వారిలో ఒకరు మెకానిక్‌గా, ఇద్దరు మేస్త్రీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలియజేస్తున్నారు. ప్రస్తుతం ఆమె కొంత మతిస్థిమితం సరిగా లేనట్టుగా మాట్లాడుతున్నారు.ఈ వివరాల ఆధారంగా ఎవరైనా ఆమె కుటుంబ సభ్యులను గుర్తిస్తే లేదా వారి ఆచూకీ తెలిసి ఉంటే, దయచేసి వెంటనే వారికి సమాచారం అందించండి.ఈ సందేశాన్ని ముఖ్యంగా వరంగల్ పెద్దమ్మగడ్డ, పోతనగర్ ప్రాంతాలకు చేరేలా వీలైనంత ఎక్కువగా షేర్ / ఫార్వర్డ్ చేయవలసిందిగా మనవి.అలాగే సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆమెను సురక్షితంగా తన కుటుంబ సభ్యుల వద్దకు చేర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తమను వేధించిన వ్యక్తిపై ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన అంగన్‌వాడీ టీచర్లతో ఎస్ఐ రవికుమార్ దురుసు ప్రవర్తన.

ఎస్ఐ ప్రవర్తనతో మనస్తాపం చెంది స్పృహ కోల్పోయి కింద పడిపోయిన అంగన్‌వాడీ టీచర్ ఆవుల మంజుల.




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 4.** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దొనకొండ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో తమను వేధించిన వ్యక్తిపై ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన అంగన్‌వాడీ టీచర్ ఆవుల మంజుల, హెల్పర్ వెంకటలక్ష్మి.ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన ఇద్దరినీ, మహిళలని కూడా చూడకుండా దంతాలపల్లి ఎస్ఐ రవికుమార్ బూతులు తిడుతూ అవమానపరిచాడని ఆరోపిస్తున్న మహిళలు తన ఛాంబర్‌లోకి పిలిచి ఎస్ఐ తమను, తమ భర్తలను అసభ్య పదజాలంతో దూషించాడని, తొక్కి చంపుతామని బెదిరించాడని ఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధితులు ఎస్ఐ ప్రవర్తనతో తీవ్ర ఆవేదనకు గురై స్పృహ కోల్పోయిన మంజులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు తమను అవమానించిన ఎస్ఐను సస్పెండ్ చేయకపోతే మాకు ఆత్మహత్యలే శరణ్యమని, తొర్రూరు సీఐ గణేష్‌కు పిటిషన్ ఇచ్చిన బాధితులు.

## అనుమతులు లేని 'ఎస్.పి.ఆర్. హైస్కూల్', అక్రమ హాస్టల్‌ను తక్షణమే సీజ్ చేయాలి!



**?కొండమల్లేపల్లి ఆగస్టు 04 (రన్ న్యూస్)** కేతావత్ బాబురామ్ నాయక్, జార్పుల జగన్ నాయక్, ఎండి. సిరాజ్, కె. రమేష్ నాయక్, పి. శ్రీకాంత్, బి. వెంకటేష్, కె. నరేష్, వి. ఆంజనేయులు, రామ్‌దాస్, రాజు నాయక్ తదితరుల ఆధ్వర్యంలో ఎం.ఈ.ఓ. కి వినతిపత్రం సమర్పణ అనుమతులు లేకుండా, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హైకోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ నడుస్తున్న 'ఎస్.పి.ఆర్. హైస్కూల్' యాజమాన్యంపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అనుమతి లేని పాఠశాల హాస్టల్ భవనాలను తక్షణమే సీజ్ చేయాలని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ (ఆర్.టి.ఐ.ఎస్.ఎస్.) ఫౌండర్ నేషనల్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురామ్ నాయక్, టి.ఎన్.ఎస్.ఎఫ్. దేవరకొండ ఇన్‌ఛార్జ్ జార్పుల జగన్ నాయక్, వై.ఎస్.ఆర్.ఎస్.యు. జిల్లా అధ్యక్షుడు ఎండి. సిరాజ్, ఎస్.హెచ్.పి.ఎస్. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. రమేష్ నాయక్, ఎన్.ఎస్.యు.ఐ. నేషనల్ కో-ఆర్డినేటర్ పి. శ్రీకాంత్, ఎస్.ఎస్. జిల్లా ఉపాధ్యక్షుడు బి. వెంకటేష్, బి.ఇ. స్టూడెంట్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె. నరేష్, ఎ.ఐ.ఎస్.ఎఫ్. జిల్లా అధ్యక్షుడు వి. ఆంజనేయులు, టి.ఎస్.ఎఫ్. జిల్లా అధ్యక్షుడు రామ్‌దాస్, ఎస్.హెచ్.పి.ఎస్. రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ తదితరులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కొండమల్లేపల్లి మండల విద్యాశాఖాధికారి (ఎం.ఈ.ఓ.) కి ఐక్య విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులతో కలసి సమగ్ర వినతిపత్రం సమర్పించారు. ?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులు (డబ్ల్యూ.పి. నెంబర్ 12250/2026), కమర్షియల్ కోర్టు ఆదేశాలు (సి.ఓ.ఎస్. నెంబర్ 21/2024) మరియు ప్రాంతీయ విద్యా డైరెక్టర్ (ఆర్.జే.డి.ఎస్.ఈ. - హైదరాబాద్) ప్రొసీడింగ్స్ (తేదీలు: 21.07.2026 ఇ 01.08.2026) ప్రకారం 'మెసర్స్ సర్వేపల్లి రాధాకృష్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ' పరిధిలోని పాఠశాలలు 'ఎస్.పి.ఆర్. హైస్కూల్' అనే బ్రాండ్ నేమ్‌ను ఉపయోగించకూడదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ యాజమాన్యం చట్టవిరుద్ధంగా తరగతులు మరియు అడ్మిషన్లు నిర్వహిస్తోందని మండిపడ్డారు. జి.ఓ.ఎం.ఎస్. నెంబర్ 1 ప్రకారం ప్రభుత్వం నుండి అధికారిక అనుమతి లభించే వరకు పాత లేదా కొత్త పేర్లతో తరగతులు నడపడం తీవ్రమైన నేరమని పేర్కొన్నారు.

## నల్లగొండ రమేష్ ను పరామర్శించిన గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కక్కర్ల శ్రీనివాస్ గౌడ్.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 4.** నల్లగొండ రమేష్ తండ్రి నరసయ్య మృతి చెంది నాలుగో రోజు అయిన సందర్భంగా గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కాకర్ల శ్రీనివాస్ గౌడ్ మంగళవారం నాడు వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్, పాలకుర్తి రాహుల్ పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందించిన మహిళా శక్తి మై వాయిస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్ హైమారెడ్డి.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 4.** మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని ఎస్ఐఆర్ ప్రక్రియ ముగింపు దశకి వస్తున్నప్పటికీ ఇంకా ఉన్నటువంటి లోపాలను సరి చేయవలసినదిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ని కలిసి వినతి పత్రం అందించిన మహిళా శక్తి మై వాయిస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్ హైమారెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఎల్ఓ లు సరైన సమయానికి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫామ్స్ ను అందించకపోవడం.ఓటర్లకు ఉన్నటువంటి సందేహాల నివృత్తిని తీర్చకపోవటము.ఓటర్లకు తగు రీతిలో స్పందించకపోవడం. ఎస్ఐఆర్ ఫాములను ఇంకా డివిజన్లలో ఓటర్లకు అందించకపోవడం. బిఎల్ఓ లు గ్రామాలలో ఒక దగ్గర కూర్చుని ఓటర్లను పిలిపించుకొని ఎస్ఐఆర్ ఫామ్స్ అందించటం.సమస్యలను పరిష్కరించి బిఎల్ వో లను తక్షణమే ఓటర్లకు అందుబాటులో ఉంచే విధంగా తగు చర్యలు తీసుకొని ఓటర్లలో ఉన్నటువంటి అభద్రతాభావాన్ని నివృత్తి చేయవలసిందిగా కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రమేష్ అంబటి ట్రెజరర్ మహిళా శక్తి మహిళా సంఘం, బిజెపి నాయకులు ఆంజనేయులు ముదిరాజ్,శ్రీనివాస్ ముదిరాజ్, ఆర్తి, నందిని తదితరులు పాల్గొన్నారు.

## జనగామ అమ్మ ఫౌండేషన్ గూగులోత్ శోభన్ కబడ్డీ ఆటగాడు పుట్టినరోజు



**జనగామ ఆగస్టు 04 (రన్ న్యూస్)** గూగులోత్ శోభన్ కబడ్డీ ఆటగాడు పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా ఏరియా హాస్పిటల్ ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలలో అల్పాహారం అందించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ పుట్టినరోజు జరుపుకుంటున్న గూగులోత్ శోభన్ జనగామ అమ్మ ఫౌండేషన్ టీం తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఇప్పుడున్న యువతకు స్ఫూర్తిదాయకమని పుట్టినరోజు సందర్భంగా ఆకలితో ఉన్న వారికి ఒక పూట ఆకలి తీర్చాలని భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మీ గ్రామస్థాయి పట్టణా స్థాయిలో ప్రజలు యువత ఏకమై సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో సేవాలాల్ సేన జిల్లా యువజన అధ్యక్షుడు తేజవత్ మోహన్ నాయక్ గణేష్ సంపత్, అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడా రవి, బింగి నరసింహులు ,కార్తీక్ శ్రీకాంత్, పాల్గొన్నారు

## హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన్ భవన్ లిబాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ సంఘ సేవకులు వలస సుభాష్ చంద్రబోస్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కోవిడ్ సంస్థ వ్యవస్థాపకురాలు అనన్య రెడ్డి కళాకారుల మధ్య ఘనంగా జరిగాయి



**హైదరాబాద్ ఆగస్టు 04 (రన్ న్యూస్)** హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన భవన్ ప్రముఖ సంఘ సేవకులు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కోవిడ్ సంస్థ వ్యవస్థాపకురాలు అనన్య రెడ్డి మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా సామాజిక సేవా రంగంలో నిస్వార్థంగా సేవ అందిస్తున్న సుభాష్ చంద్రబోస్ ప్రత్యేకంగా అభినందించారు బాలల హక్కుల కోసం బాల కార్మికుల వ్యవస్థ నిర్మూల కోసం కృషిపరుడనిఆమె పేర్కొన్నారు వివిధ జిల్లాల కళాకారుల మధ్య ఘనంగా వలస సుభాష్ చంద్రబోస్ జన్మదిన శుభాకాంక్షలు జరిగాయి

## అధికారులకు రేపు మండల స్థాయి సమావేశం



**రన్ న్యూస్:వికారాబాద్:** దౌల్తాబాద్: మండల కేంద్రంలో స్థానిక రైతువేదికలో ఈనెల 6న మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన 33 గ్రామాల గ్రామ సర్పంచ్లకు మరియు మండల స్థాయి అధికారులకు పంచాయితీకార్యదర్శులకు మండల స్థాయి సమీక్ష సమావేశం " నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీడీఓ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.కావున అధికారులు ప్రజా ప్రతినిధులు 6న ఉదయం 11 గంటలకు హాజరు కావాలని కోరారు.

## హలో బిసి... ఛలో బెంగళూరు... వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

వాల్ పోస్టర్ల ఆవిష్కరణలో పాల్గొన్న డాక్టర్ పి గోపాల్, డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**నర్సంపేట ఆగస్టు 04 (రన్ న్యూస్)** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న బెంగుళూరులో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభలను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ పి గోపాల్, వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ లు బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో నిర్వహించే అఖిలభారత జాతీయ ఓబీసీ 11వ మహా సభకు బీసీ నాయకులు పాల్గొని ఓబీసీ మహాసభలను విజయవంతం చేయాలని అన్నారు. బీసీ కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచి బీసీలకు 50% చట్ట సభల్లో రాజకీయ రిజర్వేషన్లను కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు బొనగాని రవీందర్, గాదె భద్రయ్య, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, బీసీ నాయకులు ఒడిసెల శ్రీనివాస్, గుంటుక రాజ్ కుమార్, కందికొండ సురేష్, అక్కపెల్లి కిషోర్ వినోద్ కుమార్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ?రాష్ట్రాల వారీగా వ్యవసాయ రోడ్ మ్యాప్ తయారి

--- ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి

**?ఏలూరు, ఆగస్టు 4, రన్ న్యూస్ ప్రతినిధి:** అనేక రాష్ట్రాల్లో వివిధ విభిన్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయం కోసం ప్రత్యేక రోడ్ మ్యాప్ తయారు చేయాల్సిన అవసరం ఉందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం లోక్ సభలో ఏలూరు ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి రామనాథ్ ఠాకూర్ సమాధానమిస్తూ.. అస్సాం, గోవా, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, అండమాన్ ఌ నికోబార్ దీవుల రాష్ట్రాల కోసం కేంద్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు (రోడ్ మ్యాప్) ప్రారంభించినట్లు తెలిపారు. వ్యవసాయం,వాటి అనుబంధ రంగాలలో ఉత్పాదకత, లాభదాయకత, వనరుల వినియోగ సామర్థ్యాన్ని పెంపొందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుని వ్యవసాయ రోడ్మ్యాప్ తయారు చేస్తున్నట్లు చెప్పిన మంత్రి, వివిధ పథకాల కింద వార్షిక కార్యాచరణ ప్రణాళికలను రూపొందించేటప్పుడు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు ఈ మార్గదర్శక సూత్రాలను సూచనగా తీసుకోవచ్చునని తెలిపారు. ? స్థానిక వ్యవసాయ-వాతావరణ పరిస్థితులు, వాతావరణ మార్పులను తట్టుకునే గుణం,రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుంటూ, రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయ మరియు అనుబంధ వస్తువులలో స్వయం సమృద్ధిని మెరుగుపరచడం, గ్రామీణ ఉపాధి అవకాశాలను కల్పించడం, వ్యవసాయ రంగం యొక్క సుస్థిర వృద్ధిని నిర్ధారించడం వంటివి వ్యవసాయ రోడ్మ్యాప్ యొక్క ముఖ్య ఉద్దేశంగా కేంద్ర మంత్రి వివరించారు. ఈ వ్యవసాయ రోడ్మ్యాప్‌లను ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐ సి ఏ ఆర్), వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ, ఐసీఏఆర్



సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు,నిపుణులు సంయుక్తంగా సిద్ధం చేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు ఇచ్చిన సమాధానంలో కేంద్ర మంత్రి వివరించారు.

## తెలంగాణ ఉద్యమ నాయకులు,అచ్చ విద్యాసాగర్ జన్మదిన వేడుకలు.



**రన్ న్యూస్ :ఆగస్ట్. 4.వరంగల్. తూర్పు. ప్రతినిధి. నల్ల. మహేష్.** నేడు తెలంగాణ ఉద్యమ నాయకులు,అచ్చా విద్యాసాగర్ వారి జన్మదిన సంబరాలు, వారి ఇంట్లో తోటి ఉద్యమ నాయకుల మధ్య చాలా ఘనంగా జరుపబడినవి.ఉద్యమ నాయకులు మాట్లాడుతూ,2001 నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా లోని వరంగల్ తూర్పు ఇన్చార్జిగా,ఉంటూ పది సంవత్సరాలు ,తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలను, ఏకం చేసి ఒక తాటి మీదికి తీసుకొచ్చిన నాయకులు,అచ్చ విద్యాసాగర్, అని కొనియాడారు.2009 టి.ఆర్.ఎస్.వరంగల్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థిగా, పార్టీ నిలబెట్టినప్పుడు స్వల్ప ఓట్లతో,ఓటమి చెందిన ప్రజలతో మమేకంగా ఉంటూ అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు, పోలేపాక ప్రశాంత్,రాం పెల్లి శ్రీనివాసాచారి,కొడారి రవి, విజయ్ సింగ్,గుండెకారి జగన్,మొలంగూరి నెల్సన్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## వరంగల్‌కు 'వైద్య' ఊరట!..

కాజీపేటలో 30 పడకల ఆసుపత్రి, జీఎంహెచ్, టీబీ హాస్పిటల్స్ ఆధునికీకరణ

-మంత్రి దామోదర్ రాజనరసింహను కలిసిన మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 4.** వరంగల్ నగర వైద్యరంగానికి త్వరలోనే మహర్దశ పట్టనుంది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహను అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో నలుగురు ఎమ్మెల్యేల బృందం కలిసి నగరంలో పలు ఆసుపత్రుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరింది.కాజీపేట స్థానిక ప్రజల కోసం 30 పడకల నూతన ఆసుపత్రి ఏర్పాటు.జీఎంహెచ్ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి భవన పనుల పూర్తి, ఆధునిక వైద్య పరికరాల సరఫరా.టీబీ ఆసుపత్రి: కొత్త భవన నిర్మాణం, నూతన అంబులెన్స్, ఎక్స్-రే సదుపాయాలు.

## బాలికల ఉన్నత విద్యకు ప్రభుత్వం అండగా ఉంటుంది

: మంత్రి సీతక్క

కన్నాయిగూడెం కేజీబీవీలో విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ



**కన్నాయిగూడెం, ఆగస్టు 4 (రన్ న్యూస్) :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. మంగళవారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 20 మంది విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లను మంత్రి సీతక్క అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ కార్యక్రమం ద్వారా ఎంపిక చేసిన కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో నీట్, ఐఐటీ-జేఈఈ, క్లాట్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందిస్తోందని తెలిపారు. విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యతో పాటు తమ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వం బాలికల విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, మహిళా సాధికారతకు విద్యే ప్రధాన బలమని మంత్రి పేర్కొన్నారు. పాఠశాల లేదా ఉన్నత విద్యలో ఏ సహాయం అవసరమైనా తనను వ్యక్తిగతంగా సంప్రదించాలని, తన శక్తిమేరకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. క్రమశిక్షణ, పట్టుదల విజయానికి మూలాధారాలని, చదువు ఒక్కటే జీవితాన్ని మార్చగల శక్తి కలిగి ఉందని పేర్కొంటూ, విద్యార్థి దశలో సమయాన్ని సద్వినియోగం చేసుకుని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని మంత్రి సీతక్క విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. సిద్ధార్థ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## సిపి శ్వేతా రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన రెడ్డి జే ఏ సి నేతలు.




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 4.** వరంగల్ పోలీసు కమిషనర్ గా నూతనంగా వచ్చిన సిపి శ్వేతా రెడ్డి ని రెడ్డి జే ఏ సి రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి జిల్లా అధ్యక్షులు అర్జుల కిషన్ రెడ్డి కలిసి వారికి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.శ్వేతా రెడ్డి ఎంతో కష్టపడి చదివి మొదటి ప్రయత్నం లో ఐపిఎస్ సాధించి వివిధ హోదాల్లో పనిచేసి వరంగల్ సిపి గా రావడం గర్వకారణం అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ లో వరంగల్ పోలీస్ కమిషరనేట్ ను ముందు వుంచాలని రెడ్డి జాక్ పక్షాన పోలీసు చేసే సేవ కార్యక్రమాల్లో తమ వంతు సహకారం వుంటుందని అన్నారు. సిపి ని కలిసిన వారిలో హసన్ పర్తి రెడ్డి సంఘం అధ్యక్షులు వీసం సురేందర్ రెడ్డి తో పాటు రెడ్డి సంఘం నాయకులు రాధారపు సంజీవ రెడ్డి ,దామోదర్ రెడ్డి,నల్లా రాజీ రెడ్డి, గంగిడి ప్రభాకర్ రెడ్డి ,రాఘవ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 4.** నూతనంగా నిర్మాణంలో ఉన్న వరంగల్ జిల్లా కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద క్షేత్రస్థాయిలో పరిశీలించారు.నిర్మాణ పనుల పురోగతి, వివిధ విభాగాల పనుల స్థితిగతులను పరిశీలించిన కలెక్టర్, ఇంకా మిగిలి ఉన్న పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీర్లు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.భవన నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, కూడా సిపిఓ అజిత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మతం మారితే కులం మారదు"

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి.

దళిత క్రైస్తవుల హక్కుల పరిరక్షణ పార్లమెంట్ సమావేశలలో జరగాలి.

రాజ్యాంగ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం కృషిక చేయాలి.



**జిల్లా దళిత కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్.** వరంగల్ ఆగస్టు 04 (రన్ న్యూస్) వరంగల్ నగరంలోని పోచమ్మ సెంటర్లో ఈర్ల కుమార్ అధ్యక్షతన నిర్వహించిన దళిత క్రైస్తవ శాంతియుత మహా దీక్ష కార్యక్రమానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం అధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ హాజరై ఇట్టి శాంతియుత మహా దీక్షలకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, జీవనం అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం అధ్యక్షులు పేర్కొన్నారు. దళిత క్రైస్తవుల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక సమానత్వం, మతం కులానికి సంబంధించిన అంశాలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం లో పొందుపార్చిన ఆర్టికల్ 25,26,27,28 లో ప్రతి పౌరుడికి స్వచ్ఛ, సమానత్వం, సమాన హక్కులు కల్పించిందని, కులం, మతం, భాష, జాతి అనే భేదాలకు అతీతంగా ప్రతి వ్యక్తికి జీవితం గడిపే హక్కు ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం ప్రతి అణగారిన వర్గానికి అందాలని వారు అన్నారు. పార్లమెంటు సమావేశాలలో దళిత క్రైస్తవులకు ప్రత్యేక హోదా కల్పిస్తూ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాను కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. దళిత క్రైస్తవుల సమస్యలు కేవలం ఒక మతానికి సంబంధించినవి కావని, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధి, సమాన అవకాశాలు, విద్య, ఉపాధి, సంక్షేమం వంటి అంశాలకు సంబంధించినవని వివరించారు. సమాజంలో వివక్షను పూర్తిగా నిర్మూలించేందుకు రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, "మతం మారితే కులం మారదు" అనే భావనను ప్రస్తావించారు. సామాజిక వాస్తవాలు, చారిత్రక పరిస్థితులు అణచివేతల ప్రభావం అనేక కుటుంబాల జీవితాల్లో కొనసాగుతున్నాయని, అందువల్ల వెనుకబడిన వర్గాల సమస్యలను రాజ్యాంగ స్ఫూర్తితో పరిశీలించాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ అంశాలపై తుది నిర్ణయాలు తీసుకోవడం ప్రభుత్వాలు మరియు న్యాయవ్యవస్థ పరిధిలో ఉండే విషయమని కూడా భారత రాజ్యాంగంలోని సమానత్వ సూత్రాలు ప్రతి పౌరుడికి వర్తిస్తాయని, చట్టం ముందు అందరూ సమానులేనని ఆయన గుర్తు చేశారు. సామాజిక న్యాయం అనేది ఏ ఒక్క వర్గానికో పరిమితం కాకుండా, అవసరమైన ప్రతి పౌరునికి అందేలా పాలన సాగాలని అన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(9)



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 4.** స్వర్గీయ పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి సతీమణిని మరియు వారి పిల్లలను కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని కోల్పోవద్దు అని చెప్పి సంఘీభావాన్ని ప్రకటించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(9 సంవత్సరాల) నాయకులు.

## కృష్ణా నదిలోకి సంగమేశ్వరం ఆలయం.

8 నెలల తర్వాతే దర్శనం.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 4.** సోమశిల,శ్రీశైలం ప్రాజెక్ట్ బ్యాక్‌వాటర్స్‌లో ఉన్న సంగమేశ్వరం దేవాలయం మళ్లీ జలాధివాసానికి చేరువవుతోంది.ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టో నీటి మట్టం 849.6 అడుగులు ఉంది.నీటి మట్టం 841 అడుగులకు చేరగానే ఆలయ గర్భగుడిలోకి నీరు ప్రవేశిస్తుంది.867 అడుగులకు చేరితే ఆలయం పూర్తిగా నీటిలో మునిగిపోతుంది.దీంతో భక్తులకు స్వామివారి దర్శనం నిలిచిపోనుండగా సుమారు 8 నెలల తర్వాత నీటి మట్టం తగ్గిన అనంతరం మాత్రమే మళ్లీ దర్శనం లభించే అవకాశం ఉంది.ఈ ఆలయం ప్రత్యేకత ఏమిటంటే శ్రీశైలం జలాశయం నీటి మట్టాన్ని బట్టి ప్రతి ఏడాది కొన్ని నెలలు నీటిలో మునిగిపోతుంది.నీటి మట్టం తగ్గిన తర్వాత ఆలయం తిరిగి బయటకు వచ్చాక భక్తులకు దర్శనానికి తెరుస్తారు.

## స్మశాన వాటికలో పనులను పరిశీలించిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 4.**నర్సంపేట వరంగల్ రోడ్డులోని స్మశాన వాటికలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్. మాట్లాడుతూ వర్షాలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా స్మశాన వాటికలో పేరుకపోయినటువంటి చెట్లను డోజరుతో తొలగిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ సలావుద్దీన్ అయూబ్ ఖాన్, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, వార్డు జవాన్ మాదాసి భరత్, మున్సిపల్ కార్మికులు, పాల్గొన్నారు.

## ఎన్నికల హామీల అమలులో ఎన్డీఏ ప్రభుత్వమే ఆదర్శం

: వక్కలగడ్డ మల్లికార్జునరావు

సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల్లో సంతృప్తి -- ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులతో కలిసి పాల్గొన్న టీడీపీ నేతలు





**వినుకొండ, ఆగస్టు 4 (రన్ న్యూస్ ప్రతినిధి):**గత ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానిదేనని పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు అన్నారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో అమలవుతున్న సూపర్ సిక్స్ పథకాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులతో కలిసి మంగళవారం వినుకొండ పట్టణంలోని ఇందిరానగర్‌లో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్కలగడ్డ మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అవలంబించిన విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనా అనుభవంతో పరిశ్రమలను ఆకర్షిస్తూ, సంపద సృష్టి ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతున్నారని పేర్కొన్నారు. ప్రపంచంలోని పలు దేశాలు పోటీపడినా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంపై ఉన్న విశ్వాసంతో బహుళజాతి సంస్థ రూ. లక్ష కోట్ల పెట్టుబడితో విశాఖపట్నంలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు ముందుకు రావడం రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ అనవసర ఆరోపణలు చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వం ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని, ఇప్పుడు డీఎస్సీపై అక్రమాలంటూ ప్రచారం చేయడం ప్రజలను తప్పుదారి పట్టించడమేనని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా మహిళలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వక్కలగడ్డ మల్లికార్జునరావు పేర్కొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి.



**రామగుండం కమిషనరేట్ ఆగస్టు 4(రన్ న్యూస్)** భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, విద్యార్థులకు ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రామగుండం బీజేవైఎం ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని పలు కళాశాలల్లో ఫీజుల బకాయి--బీజేపీ లడాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి విద్యార్థులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని, వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఫీజులు చెల్లించకపోవడంతో వేలాది మంది విద్యార్థులు విద్యను కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కళాశాలల యాజమాన్యాలు కూడా ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నాయని అన్నారు. విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పూర్తి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని, ప్రభుత్వం స్పందించే వరకు ప్రజాస్వామ్యబద్ధమైన ఉద్యమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ మిడివెల్లి ఆంజనీ ప్రసాద్ కో ఇన్చార్జ్ సిలారపు కళ్యాణ్, మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, బోడకుంట సుభాష్, ఊరగొండ అపర్ణ,జక్కన బాలు, బూడిద హర్ష, జక్కుల పద్మ-ప్రవీణ్, తాళ్లపల్లి నరేష్, నడిగట్టు రాజేందర్, హనుమాన్ల వెంకటేష్, అనిల్, ఆకునూరు రమేష్, కొల్లూరి శ్రీకాంత్, బాధవాత్ అనిల్ నాయక్, మాడ ప్రభాకర్, మిస వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## టీ రత్నం 2వ వర్ధంతి సందర్భంగా సరోజినీ వృద్ధాశ్రమంలో అన్నదానం



**భద్రాచలం, ఆగస్టు 4(రన్ న్యూస్) :**భద్రాచలంలోని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయుడు, సంఘ సీనియర్ సభ్యులు స్వర్గీయ టి. రత్నం రెండవ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఘనంగా శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించి, అనంతరం సరోజినీ వృద్ధాశ్రమంలో అన్నదానం చేపట్టారు. పాత ఎల్ఐసీ కార్యాలయం ఎదురుగా ఉన్న సంఘ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో టి. రత్నం చిత్రపటానికి అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. "టి. రత్నం అమర్ హై", "టి. రత్నానికి జోహార్" అంటూ నినాదాలు చేస్తూ సభ్యులు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కూనవరం రోడ్డులోని సరోజినీ వృద్ధాశ్రమంలో సుమారు 150 మంది వృద్ధులు, అనాథలకు భోజనాన్ని అందించారు. భోజనాన్ని స్వీకరించిన వృద్ధులు, తమను గుర్తించి అన్నదానం నిర్వహించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంఘ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, టి. రత్నం గారు గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయుడిగా సేవలందిస్తూ ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన గొప్ప విద్యావేత్త అని కొనియాడారు. ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు సీహెచ్. సుబ్బయ్య చౌదరి, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి. ప్రసాద్, కోశాధికారి డి. కృష్ణమూర్తి, సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ, సలహాదారు మాదిరెడ్డి రామ్మోహనరావు, నాయకులు ఎస్. రాజబాబు, ఐ.వి.వి. సత్యనారాయణమూర్తి, బందు నరసింహారావు, సూరిశెట్టి కృష్ణ, పుల్లారావు, శ్యామసుందరరావు, జి. మురళీకృష్ణ, ఎం. కిషన్‌రావు, ఎన్. జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను గుర్తించి ప్రజా పోరాటాలను నిర్మించాలి

ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ఇంచార్జి

ఎంఎస్పి జాతీయ నేత ఏపూరి వెంకటేశ్వర్ రావు మాదిగ



**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** ఎమ్మార్పీఎస్ ప్రజా సమస్యలను గుర్తించి బలమైన ప్రజా పోరాటాలను నిర్మిస్తుందని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ఇంచార్జి ఏపూరి వెంకటేశ్వర్ రావు మాదిగ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి,అనుబంధ విభాగాల జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ నద్దునూరి రఘు కుమార్ మాదిగ సభ అధ్యక్షతన ముఖ్య అతిధిగా ఏపూరి వెంకటేశ్వర్ రావు మాదిగ విచ్చేసి మాట్లాడుతూ..గత మూడు దశాబ్దాలుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాజీలేని పోరాటం చేసి ఎస్సి వర్గీకరణను సాధించడమే కాకుండా మాదిగలతో పాటు పేద వర్గాల సంక్షేమం కోసం ఉద్యమాలు నడిపి పలు అనేక సంక్షేమ పథకాలు సాధించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం మత దురహంకారం కుల వివక్షత సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం పోరాడుతుందని ఆయన తెలిపారు.ఈ దేశంలో దుర్మార్గమైన కుల వ్యవస్థ ఉండడం వలన వివక్షతకు గురై పేదరికంలోనే మిగిలిపోయామని అణగారిన వర్గాల ఆర్థిక ఎదుగుదలకు పేదరికన్ని నిర్మూలించేందుకు ఉద్యమించాలని అన్నారు. రాజకీయ చైతన్యాన్ని సృహను విడువకుండా బలమైన ప్రజా పోరాటాలను నిర్మించాలని అందుకు గ్రామ స్తాయిలో అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పోరాడాలని పిలుపునిచ్చారు ఎమ్మార్పీఎస్ అన్ని అనుబంధ విభాగాల కమిటీలు రద్దైనా సందర్భంగా నూతన గ్రామ కమిటీలు ఏర్పాటు చేసుకొని అన్ని అనుబంధ విభగాలను సంస్థగతంగా పునరనిర్మాణం చేసుకొని శక్తివంతంగా తయారు చేయాలన్నారు. నూతన విద్యార్థి, యువ తరాన్ని ఉద్యమంలోకి తీసుకోచ్చి క్షేత్ర స్థాయిలో శ్రమించాలని సూచించారు.మహనీయుల ఆశయాల సాధనకి, పీడిత వర్గాల విముక్తికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన ఉద్యమ కార్యాచరన విజయవంతం కోసం నాయకులందరు పనిచేయాలని, నూతన కమిటీలు, అన్ని గ్రామాలు, మండలాలు, జిల్లా కమిటీలను ఏర్పాటు చేసుకొని బలంగా తయారు కావాలని అందుకు శ్రేణులు గ్రామాలకు తరలాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా మాజీ అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ , ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి. కో ఇంచార్జ్లు అర్షం సుధాకర్ మాదిగ వేల్పుల గణేష్ మాదిగ. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కొమ్ముల సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ పెద్దాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలుకటి అనిల్ మాదిగ, విహెచ్పిఎస్ నాయకులు ఎలకటి బాలరాజు ఎంఆర్పిఎస్ నాయకుడు అర్షం రాజుకర్ మాదిగ,అర్షం విక్రమ్ మాదిగ,అర్షం సతీష్ మాదిగ,అర్షం ప్రశాంత్ మాదిగ,నాగారపు మొగిలి మాదిగ నదునూరి రాజు మాదిగ,అర్షం రంజిత్ మాదిగ కొడపాక రాజు మాదిగ,అర్షం కళ్యాణ్ మాదిగ,కలకోటి రాజేష్ మాదిగ,అర్షం బిక్షపతి మాదిగ,అర్షం పవన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాట నాయకులు,అచ్చ విద్యాసాగర్ పుట్టినరోజు సంబరాలు.



**రన్ న్యూస్ :ఆగస్ట్. 4.వరంగల్.తూర్పు. ప్రతినిధి. నల్ల.మహేష్.** వరంగల్,కాశిబుగ్గ లోని తిలక్ విగ్రహం దగ్గర తెలంగాణ పోరాట నాయకులు,అచ్చా విద్యాసాగర్ పుట్టినరోజు ని పురస్కరించుకొని కేక్ కట్ చేయడం జరిగింది. తెలంగాణ ఉద్యమ పోరాట నాయకులు,అచ్చా విద్యాసాగర్ , 2001 నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా లోని వరంగల్ తూర్పు ఇన్చార్జిగా ఉంటూ 10 సంవత్సరాలు తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలను ఏకం చేసి ఒక తాటి మీదికి తీసుకొచ్చిన నాయకుడు అచ్చ విద్యాసాగర్. 2009 టి.ఆర్.ఎస్.వరంగల్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ నిలబెట్టినప్పుడు స్వల్ప ఓట్లతో ఓటమి చెందిన ప్రజలతో మమేకంగా ఉంటూ అనేక కార్యక్రమాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, తెలంగాణ ఉద్యమ నాయకులు, సందేళ్ళ సునీల్,ఉద్యమ సమితి రాష్ట్ర అధ్యక్షులు, అడ్వకేట్ నీల శ్రీధర్ రావు, టీజే రాష్ట్ర అధికార ప్రతినిధి,మోహన్, టి.ఎస్.ఆర్. టీ.సి.నెంబర్, గోరంట్ల,మనోహర్, తెలంగాణ ఉద్యమ నాయకులు కొడారి రవి , నాయకులు,శ్రీనివాస్ చారి , ములంగూరి,నెల్సన్ , క్యాతం రమేష్, గుజ్జేటి రాజు,ముల్క సురేష్ ఎంఎస్ ,దాసరి వేణు, చందర్ ,ప్రభాకర్ ,శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇముడాపూర్ లో ఘనంగా పోచమ్మ బోనాలు



**రన్ న్యూస్: వికారాబాద్ :** దౌల్తాబాద్:మండలంలోని ఇముడాపూర్ గ్రామంలో మంగళవారం నాడు పోచమ్మ అమ్మవారి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈకార్యక్రమనికి గ్రామ సర్పంచ్ బోయిని వెంకటయ్య,హాజరై మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ పోలీస్..!



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 4.** వరంగల్ బట్టుపల్లి రోడ్డులో కరీమాబాద్‌కు చెందిన పవన్ అనే వ్యక్తి ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని అప్రమత్తంగా స్పందించి, సాహసోపేతంగా అతడిని రక్షించారు. వారి వేగవంతమైన చర్యల వల్ల పెద్ద ప్రమాదం తప్పింది.ప్రాణాలను కాపాడేందుకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించిన పోలీసుల సేవలు అభినందనీయం. వారి సమయస్ఫూర్తి, ధైర్యసాహసాలకు ప్రతి ఒక్కరూ "శభాష్ పోలీస్" అని అభినందించాల్సిందే.

## ఏపీవో, ఈసీ, టిఏ,సిఓల పెన్డౌన్



**రన్ న్యూస్: వికారాబాద్:** దౌల్తాబాద్: గత 20 సంవత్సరాల నుండి ఉపాధి హామీ ఈజిఎస్ పనుల్లో వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఏపిఓ,మరియు ఈసీ,టీఏ,సిఏ లు అంత కలిసి పెన్ డౌన్ నిర్వహించారు. ఈసందర్భంగా ఈజిఎస్ లో పని చేస్తున్న వారిని గత మూడు నెలలుగా జీతాలు చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అందుకే ఈనెల 15 వరకు తామంతా పెన్డౌన్, షట్డౌన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, అన్నారు. ఈకార్యక్రమంలో ఏపిఓ, అంజిలయ్య, ఈసి నరహరి, టీఏలు మరియు సిఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలస్యం చేస్తే చాలా కష్టం..

దేశంలో జనన మరణాల నమోదు ప్రక్రియను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కీలక బిల్లుకు పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. జనన మరణాల నమోదు (సవరణ) బిల్లు–2026కు మంగళవారం రాజ్యసభ ఆమోదం తెలిపింది. లోక్‌సభలో ఇదివరకే ఆమోదం పొందిన ఈ బిల్లు, త్వరలోనే చట్టరూపం దాల్చనుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. తాజా సవరణల ప్రకారం, జనన లేదా మరణ ధ్రువీకరణ పత్రాలను ఆలస్యంగా నమోదు చేయాలంటే కఠిన నిబంధనలు వర్తిస్తాయి. ఘటన (పుట్టిన లేదా మరణించిన) జరిగిన ఏడాది తర్వాత (రెండేళ్ల లోపు) నమోదు చేయాల్సి వస్తే జిల్లా మేజిస్ట్రేట్ లేదా సబ్–డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందస్తు అనుమతి పొందడం తప్పనిసరి. ఒకవేళ రెండేళ్లు దాటిన పక్షంలో, ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు ఉంటేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. ఈ సందర్భంగా మంత్రి నిత్యానంద రాయ్ మాట్లాడుతూ, జనన మరణాలను నిర్ణీత సమయంలోగా నమోదు చేయడాన్ని ప్రోత్సహించడంతో పాటు, తప్పుడు సమాచారం, అవకతవకలను అరికట్టడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3.5 లక్షల రిజిస్ట్రేషన్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, 2014లో 86.6 శాతంగా ఉన్న జననాల నమోదు 2024 నాటికి 99 శాతానికి పైగా చేరిందని ఆయన వివరించారు. అదేవిధంగా మరణాల నమోదు 72.5 శాతం నుంచి 99.4 శాతానికి పెరిగిందని మంత్రి వెల్లడించారు. బిల్లుపై జరిగిన చర్చలో భాగంగా బీజేపీ ఎంపీ దర్శన సింగ్ మాట్లాడుతూ, ఈ కొత్త సవరణలు వ్యవస్థను మరింత సరళంగా, పారదర్శకంగా మారుస్తాయని కొనియాడారు. అయితే, రెండేళ్ల తర్వాత జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించాలనే నిబంధనపై బీజేడీ ఎంపీ డాక్టర్ సంతృప్త్ మిశ్రా కొంత ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఇప్పటికే పనిభారంతో ఉన్న న్యాయస్థానాలపై మరింత ఒత్తిడి పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వైసీపీ, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, అన్నాడీఎంకే సహా పలు పార్టీల సభ్యులు ఈ బిల్లుకు మద్దతు తెలిపారు.

## హైడ్రా భూములు అమ్మేద్దాం.

ఆర్థిక వనరుల సమీకరణ కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 4.** భారీయెత్తున నిధులు సమకూర్చుకోవడమే లక్ష్యంగా సర్కారు అడుగులు నిరుపయోగంగా ఉన్న భూములు, న్యాయపరమైన చిక్కులు రాని భూముల విక్రయంపై దృష్టి టీజీఐఐసీ, హెచ్ఎండీఏల ద్వారా భూములు వేలం వేయించే ఆలోచనలో ప్రభుత్వం మరోవైపు రెండు సంస్థలకు నెలవారీ టార్గెట్ విధించిన ఉప సంఘం చెరో వెయ్యి కోట్ల చొప్పున రూ.2 వేల కోట్లు సమీకరించాలని ఆదేశం! చేతులెత్తేసిన హెచ్ఎండీఏ.. ఏకీభవించని సబ్ కమిటీ.

## పకడ్బందీగా పోలీస్ ఉద్యోగ నియామకాలు.

పరీక్షల నిర్వహణపై ప్రత్యేక నిఘా.

అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 4.** పోలీస్ ఉద్యోగ నియామకాల భర్తీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం 7437 పోస్టుల భర్తీ ప్రక్రియపై నిఘా వర్గాలు ముఖ్యమంత్రికి కీలక సమాచారం అందించాయి. నియామక ప్రక్రియకు ఎలాగైనా భంగం కలిగించాలని కొన్ని రాజకీయ పార్టీలతో పాటు ఇతర శక్తులు ప్రయత్నిస్తున్నట్లు నిఘా వర్గాలు సీఎం దృష్టికి తీసుకెళ్లాయి.ఈ నేపథ్యంలో డీజీపీ సీవీ ఆనంద్ తో పాటు పోలీస్ ఉన్నతాధికారులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇటీవల విడుదలైన నోటిఫికేషన్ కు సంబంధించి నియామక ప్రక్రియను పకడ్బందీగా, పూర్తి పాదర్శకంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. నియమ నిబంధనలను అనుసరించి ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ప్రశ్నపత్రాల తయారీ, ముద్రణ, రవాణాతో పాటు అన్ని ప్రక్రియలలో అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ముఖ్యంగా కోచింగ్ సెంటర్స్ పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. నియామక పరీక్షల నిర్వహణపై సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల్లో ఎలాంటి దుష్ప్రచారం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేసే దళారులు, నకిలీ వెబ్ సైట్లు, సోషల్ మీడియా అకౌంట్లపై సైబర్ క్రైమ్ విభాగంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణ పూర్తయ్యే వరకు సైబర్ సెక్యూరిటీ, ఇంటలీజెన్స్ విభాగం పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ అత్యవసర సమావేశంలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, డీజీపీ సీవీ ఆనంద్, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్, పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ వి.వి.శ్రీనివాస రావు, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దులో చైనా శతఘ్నులను మోహరించిన పాకిస్థాన్

భారత సరిహద్దు వెంబడి చైనా తయారీకి చెందిన దాదాపు 250 ఎస్‌హెచ్–15 శతఘ్నులను పాకిస్థాన్ మోహరించినట్లు వెలువడిన వార్తలపై భారత్ తీవ్రంగా స్పందించింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి 'అవసరమైన ప్రతి చర్య' తీసుకుంటామని మంగళవారం